భారత ఆర్థిక వ్యవస్థ.. వివిధ రంగాల ప్రగతి

స్వాతంత్ర్యానంతరం భారతదేశ ఆర్థిక వ్యవస్థ క్రమేణా మార్పుచెందుతూ వచ్చింది. ఈ మార్పు 1980లలో మరింత వేగాన్ని పుంజుకుంది. 2003-04 తర్వాత నుంచి మార్కెట్ ధరల వద్ద స్థూల దేశీయోత్పత్తిలో 8 శాతానికి పైగా వృద్ధి నమోదైంది. 2007-08లో భారత ఆర్థిక వ్యవస్థ 8.7 శాతం వృద్ధి సాధించింది. 11వ పంచవర్ష ప్రణాళికలో నిర్దేశించిన 9 శాతం లక్ష్యాన్ని సాధిం చేందుకు స్వదేశీ పెట్టుబడులతోపాటు పాదుపు లో వృద్ధి అవసరం. ప్రపంచంలో 33 దేశాలు ఆహారం, ఇంధన ధరల పెరుగుదల కారణంగా సామాజిక అశాంతిని ఎదుర్కొంటాయని ప్రపంచ బ్యాంకు పేర్కొంది!!

సామాజిక సంక్షేమాన్ని తెలుసుకోవడానికి తలసరి ఆదాయ వృద్ధిని పరిమాణాత్మక సూచీగా పరిగణించవచ్చు. తలసరి వినియోగాన్ని కూడా మరో పరిమాణాత్మక సూచీగా భావించవచ్చు. స్థిర మార్కెట్ ధరల వద్ద లెక్కించిన తలసరి స్థూల దేశీయోత్పత్తి లో (1999-2000 స్థిర ధరలు) వృద్ధి.. 1980-81 నుంచి 1991- 92 మధ్య కాలంలో 3.1 శాతం కాగా, 1992-93 నుంచి 2002- 03 మధ్యకాలంలో 3.7 శాతం.. 2003-04 నుంచి 2007-08 మధ్య 7.2 శాతం కనపరచింది. దీన్నిబట్టి దశాబ్ద కాలంలో సగటు ఆదాయం రెట్టింపైందని భావించ వచ్చు. తలసరి ఆదాయంతోపాటు తలసరి ప్రైవేటు వినియోగ వ్యయం కూడా పెరిగింది. 1980-81 నుంచి 1991-92 మధ్యకాలం లో.. తలసరి వినియోగంలో 2.2. శాతం వృద్ధి చోటుచేసుకుంది. 1990లలో 2.6 శాతం నుంచి 2003-04 నుంచి 2007-08 మధ్య కాలంలో.. సగటు తలసరి వినియోగ వృద్ధి 5.1 శాతానికి పెరిగింది. ప్రస్తుత ధరల వద్ద 2007-08లో జీడీపీ రూ.46,93,602 కోట్లుగా కేంద్ర గణాంక సంస్థ అంచనా వేసింది.

సాగు సమస్యలను అధిగమించి:

ధరల పెరుగుదల ప్రభావాన్ని అతిక్రమించడానికి స్థిర ధరల్లో లెక్కిం చిన వాస్తవ స్థూల ఉత్పత్తిని పరిగణనలోకి తీసుకొని ఆర్థికాభివృద్ధిని అంచనా వేయాలి. ప్రణాళికా యుగంలో నూతన ఆర్థిక విధానాల వల్ల వ్యవసాయ రంగంలోని ఒడిదొడుకులను సైతం తట్టుకొని నిలబడే స్థితికి ఆర్థిక వ్యవస్థ చేరుకుంది. 2007-08లో విద్యుచ్ఛక్తి, కమ్యూనిటీ సేవలు, వాణిజ్యం, హోటళ్లు, రవాణా, సమాచార రంగాలు మినహా.. మిగతా అన్ని రంగాల్లోనూ తగ్గుదల కనిపించింది. జాతీయాదాయం లో.. వివిధ రంగాల వాటా పరిశీలించినప్పుడు..ప్రాథమిక రంగ వాటా క్రమంగా తగ్గుతూ.. ద్వితీయ, తృతీయ రంగాల వాటా పెరగ డాన్ని గమనించవచ్చు. ఒక దేశం అభివృద్ధిని సాధిస్తున్నప్పుడు... ఆ దేశంలోని శ్రామికులు అధిక శాతం మంది ద్వితీయ, తృతీయ రంగా ల్లో పనిచేస్తుంటారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో తృతీయ రంగంలో పనిచేసే శ్రామికుల శాతం పెరిగింది. అంతేకాకుండా.. స్థూల దేశీయోత్పత్తిలో ఈ రంగం వాటా కూడా పెరిగింది.

ప్రాథమిక రంగం:

ప్రాథమిక రంగంలో వ్యవసాయం, పశుపోషణ, అడవులు, చేపల పెంపకం ముఖ్యమైనవి. మానవుడి మనుగడకు ఇవి అత్యవసరం కూడా. అందుకే దీన్ని ప్రాథమిక రంగం అంటారు. స్థూల దేశీయోత్ప త్తిలో ప్రాథమిక రంగం వాటా (వ్యవసాయం, అడవులు, చేపల వాటా) 1950-51లో 57.7 శాతం. అది 2004-05లో 20.8 శాతానికి, 2006-07లో 18.5 శాతానికి తగ్గింది. 9వ, 10వ పంచవర్ష ప్రణాళికల కాలంలో వ్యవసాయ రంగ సగటు వృద్ధి 2.5 శాతం. కాగా, 11వ ప్రణాళిక మొదటి సంవత్సరంలో 2.6 శాతం వృద్ధి సాధించింది. 1981-82 తర్వాత వ్యవసాయ, వ్యవసాయేతర రంగాల మధ్య వృద్ధిలో తేడా అధికమైంది. 1996-97 తర్వాత పారిశ్రామిక, సేవల రంగాల వృద్ధి వేగవంత మవడంతో... వ్యవసాయ రంగ వృద్ధిరేటుకు, పారిశ్రామిక, సేవ రంగాల వృద్ధిరేటుకు మధ్య తేడా ఇంకా ఎక్కువై ది. ఇటీవల కాలంలో... మొత్తం ఆహార ధాన్యాల్లో దాదాపు 40 శాతం ఉత్తర ప్రదేశ్, పంజాబ్, ఆంధ్రప్రదేశ్‌లలోనే ఉత్పత్తి అవుతున్నాయి. 2005-06లో దేశంలో గోధుమ ఉత్పత్తిలో ఉత్తరప్రదేశ్ మొదటి స్థానాన్ని, పంజాబ్ రెండో స్థానాన్ని, హర్యానా మూడో స్థానాన్ని పొందాయి. ఇదే సంవత్సరానికి సంబంధించి బియ్యం ఉత్పత్తి లో పశ్చిమ బెంగాల్ మొదటి స్థానాన్ని, ఆంధ్రప్రదేశ్ రెండో స్థానం, ఉత్తర ప్రదేశ్ మూడో స్థానం పొందాయి. పప్పుధాన్యాల ఉత్పత్తి మధ్యప్ర దేశ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలో ఎక్కువ. ధాన్యం గింజల ఉత్పత్తి లో... కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్‌లు మొదటి మూడు స్థానాలు సాధించాయి. చిరు ధాన్యాల తలసరి వినియోగం... రోజుకు 1990-91లో 468 గ్రాముల నుంచి 2005-06లో 412 గ్రాములకు తగ్గింది. ఇదే కాలానికి సంబంధించి వీటి వినియోగంలో 13 శాతం తగ్గింది. పప్పుధాన్యాల తలసరి వినియోగం.. రోజుకు 1956-57లో 72 గ్రాముల నుంచి 1990-91లో 42 గ్రాములకు.. 2005-06లో 33 గ్రాములకు తగ్గింది. గత ఐదు దశాబ్దాలుగా జీడీపీలో చేపల వాటా 1 శాతంగానే ఉంది. అడవుల వాటాలో క్రమంగా తగ్గుదల కనిపిస్తోంది.

1950-51లో స్థూల దేశీయోత్పత్తిలో... అడవుల వాటా 5 శాతం నుంచి 1980-81లో 3 శాతానికి, 2004-05లో 0.9 శాతానికి తగ్గింది.

ఆహారధాన్యాల కింద ఉన్న స్థూల భూమి విస్తీర్ణం... 1960-61లో 115.6 మిలియన్ హెక్టార్లు. అది 2006-07 నాటికి 123.5 మిలియన్ల హెక్టార్లకు పెరిగింది. ఇదే కాలంలో పప్పుధాన్యాల కింద ఉన్న భూమి 23.6 మి.హె.ల నుంచి 23.1 మి.హె.కు తగ్గింది. వేరుశనగ కింద ఉన్న భూమి 6.5 మి.హె.ల నుంచి 5.6 మి.హె.కు తగ్గగా.. గోధుమ పంట కింద ఉన్న భూ విస్తీర్ణం రెట్టింపు కంటే అధికమైంది. 1960-61లో గోధుమ పంట కింద ఉన్న భూ విస్తీర్ణం 12.9 మి.హె.ల నుంచి... 2006-07లో 28 మి.హె.లకు పెరిగింది. ఇదే కాలంలో.. పత్తి విస్తీర్ణం 7.6 నుంచి 9.1 మి.హె. లకు, జొన్న విస్తీర్ణం 0.6 మి.హె.ల నుంచి 0.8 మి.హె.లకు పెరిగింది. వరి విస్తీర్ణం 34.1 మి.హె.ల నుంచి 43.6 మి.హె. లకు పెరిగింది. భారత భూభాగంలో తీర ప్రాంతం 7520 కి.మీ, నదులు 29,000 కి.మీ, జలాశ యాలు 1.7 మి.హె.లు, సర స్సులు, చెరువులు, డొంక ప్రాంతా లు 1.8 మి.హె.లు ఉన్న మన దేశంలో మత్స్య వనరులు సమృద్ధిగా లభిస్తాయి. దేశంలోని మొత్తం శ్రామిక శక్తిలో ప్రాథమిక రంగంపై ఆధారపడిన శ్రామికశక్తి... 1972-73లో 74 శాతం. కాగా 1983లో 68.1 శాతానికి, 1993-94లో 63.9 శాతానికి, 2001-02లో 60.8 శాతానికి తగ్గింది. 2001 లెక్కల ప్రకా రం... మొత్తం గ్రామీణ జనాభా 740.2 మిలియన్లు. వీరిలో 310.6 మిలియన్లు శ్రామికులు. అంటే.. వీరి శాతం 42. గ్రామీణ ప్రాం తాల్లోని పురుష జనాభాలో 52.4 శాతం శ్రామికులు. కాగా స్త్రీ జనాభాలో 31 శాతం మంది పనిలో పాలుపంచుకుంటున్నారు.

ద్వితీయరంగం:

ద్వితీయరంగం అంటే.. పారిశ్రామిక రంగం అని అర్థం. ఇందు లో గనులు, మాన్యుఫ్యాక్చరింగ్ (తయారీ), విద్యుచ్ఛక్తి, గ్యాస్, నిర్మాణ రంగం, నీటిపారుదల ఉంటాయి. ప్రాథమిక రంగం అందించిన వస్తువుల ఆధారంగా ఉత్పత్తి సాగిస్తుండటంతో ఈ రంగాన్ని ద్వితీయ రంగం అని అంటున్నారు. 1950-51లో జీడీపీలో ద్వితీయ రంగం వాటా 14.8 శాతం. అది 2004-05లో 26.3 శాతానికి పెరిగింది. అది 2006-07లో 19.6 శాతానికి తగ్గింది. ద్వితీయ రంగంలో ముఖ్యమై నవి చిన్నతరహా, భారీ పరిశ్రమలతో కూడిన తయారీ రంగం, నిర్మాణ రంగాలు. వాస్త విక స్థూల దేశీయోత్పత్తిలో తయారీ రంగం వాటా.. 1950-51 లో 8.9 శాతం. అది 2007-08 నాటికి 9.4 శాతానికి పెరిగింది. 9వ పంచవర్ష ప్రణాళికలో తయారీ రంగం వృద్ధి 3.3 శాతం నుంచి.. 10వ ప్రణాళికలో 8.6 శాతానికి పెరిగింది. తయారీ రంగంలో రిజిస్టర్డ్, రిజిస్టర్ కాని యూనిట్లు ఉంటాయి. స్వాతం త్ర్యానంతరం రిజిస్టర్డ్ యూనిట్ల పెరుగుదలలో మంచి పురోగతి కనిపించింది. నిర్మాణ రంగం వాటా స్థూల దేశీయోత్పత్తిలో 1950-51లో 4.1 శాతం నుంచి 10వ పంచవర్ష ప్రణాళికలో సగటున 12.9 శాతానికి పెరిగి.. 2007-08లో 9.6 శాతానికి తగ్గింది. 2006-07లో దేశంలో 128.44 లక్షల సూక్ష్మ, చిన్న ఎంటర్‌ప్రైజస్ (మైక్రో అండ్ స్మాల్) ఉండగా... వీటిలో 20.32 లక్షలు రిజిస్టర్డ్ యూనిట్లు. 108.12 లక్షలు రిజిస్టర్ కానివి. 2006-07లో ఈ యూనిట్లు తయారు చేసిన ఉత్పత్తుల విలువ (2001-02 ధరల వద్ద) రూ.4,71,663 కోట్లు. ఇక్కడ 312.52 లక్షల మందికి ఉద్యోగిత ఉండగా.. ఎగుమతుల ద్వారా రాబడి రూ. 1,50,000 కోట్లకు పెరిగింది. మార్చి 13, 2007 నాటికి మైక్రో, స్మాల్ ఎంటర్‌ప్రైజస్‌కు రిజర్వ్ చేసిన వస్తువుల సంఖ్య 114. కాగా ఫిబ్రవరి 5, 2008న తిరిగి 79 వస్తువులను లైసెన్స్‌ల జాబితా నుంచి తొలగిం చారు. చిన్న, మధ్య, పెద్ద తరహా పరిశ్రమలకు సంబంధించి రికవరీ కాని బ్యాంక్ రుణాలు... మార్చి 31, 2006న రూ.5,50,444 కోట్ల నుంచి నవంబరు 23, 2007నాటికి రూ.7,55,440 కోట్లకు పెరిగాయి. 1901లో శ్రామిక వృత్తులవారీ పంపిణీ పరిశీలిస్తే.. 12.6 శాతం శ్రామిక శక్తి ద్వితీయ రంగంపై ఆధారపడి ఉంది. అది 1951లో 10.7 శాతానికి తగ్గి.. 2001-02లో 17.1 శాతానికి పెరిగింది. 2001- 02లో తయారీ రంగంలో 11.9 శాతం.. నిర్మాణ రంగంలో 4.5 శాతం.. విద్యుచ్ఛక్తి, గ్యాస్, వాటర్‌లో 0.2 శాతం, మైనింగ్, క్వారియింగ్‌లో 0.5 శాతం శ్రామిక శక్తి ఉంది.

తృతీయ రంగం:

ఇందులో వర్తకం, టూరిజం, రవాణా, సమాచార సంబంధాలు, బ్యాంకింగ్, బీమా రంగం, వ్యక్తిగత సేవలు, హోటల్ పరిశ్రమ, రియల్ ఎస్టేట్, స్టోరేజ్ ముఖ్యమైనవి. సేవల రంగం అభివృద్ధిని సాధించి... స్థూల దేశీయోత్పత్తికి అధిక వాటాను అందిస్తే.. ఆ దేశాన్ని ఆర్థికాభివృద్ధి సాధించినట్లు పేర్కొనవచ్చు. అభివృద్ధి చెందిన దేశాల స్థూల దేశీయోత్పత్తిలో.. ఈ రంగం వాటా 60 నుంచి 70 శాతం వరకు ఉంటుంది. మన దేశ జీడీపీలో సేవా రంగం వాటా 1950-51లో 28.5 శాతం. అది 2006-07 నాటికి 61.9 శాతానికి పెరిగింది. రవాణా, సమాచార రంగాలు 9వ ప్రణాళికలో 8.9 శాతం... 10వ ప్రణాళికలో 15.3 శాతం వృద్ధిని సాధించాయి. హోటళ్లు, వాణిజ్య సగటు వృద్ధి 9వ ప్రణాళికలో 7.5 శాతం నుంచి... 10వ ప్రణాళికలో 8.5 శాతానికి పెరిగింది. ఫైనాన్సింగ్, రియల్ ఎస్టేట్, గృహ రంగం 9వ ప్రణాళికలో సగటున 8 శాతం వృద్ధి సాధించగా.. 10వ ప్రణాళి కలో 9.5 శాతం సాధించాయి. తృతీయ రంగం ప్రభుత్వ, ప్రభుత్వేతర సేవలు కొనసాగించడానికి సహాయపడుతున్నందువల్ల దీనిని సేవా రంగం అంటారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి అవస్థాపనా సౌకర్యాలుగా రవాణా, సమాచారం, బ్యాంకింగ్ లాంటి సేవలు అవసరం. 1901లో మొత్తం శ్రామిక శక్తిలో 15.7 శాతం ఈ రంగంపై ఆధారపడగా.. వీరి శాతం 1951లో 17.2శాతానికి 2001లో 22.1 శాతానికి పెరిగింది. హోల్‌సేల్, రిటైల్ వాణిజ్యం, హోటళ్లు, రెస్టారెంట్‌లలో 10.5 శాతం శ్రామిక శక్తి ఆధారపడగా... రవాణా, స్టోరేజ్, సమాచారం లో 3.5 శాతం, ఇతర సేవలలో 8.1 శాతం శ్రామిక శక్తి ఆధారపడి ఉంది.

స్వాతంత్ర్యానంతరం ఎంతగా పారిశ్రామికీకరణ జరిగినప్పటికీ... మన దేశంలో వృత్తి పరమైన మార్పులో స్థిరత్వం కనిపిస్తుంది. ప్రభుత్వ కృషిలో భాగంగా ప్రణాళికా సంఘం దేశంలో వృత్తి నిర్మాణ తలో మార్పు తీసుకురావాలని భావించినప్పటికీ... అది సఫలం

కాలేదు. వ్యవసాయ రంగం నుంచి ద్వితీయ, తృతీయ రంగాల వైపు శ్రామికుల బదిలీ జరగాలంటే... వ్యవసాయ రంగంలో ఉత్పాదకత పెంచటం ద్వారా ఆహార, ముడి పదార్థాల అవసరాలు పెరుగుతున్న దేశీయ ఆర్థిక వ్యవస్థకు సరిపోయే విధంగా ఉండటానికి ప్రయత్నించారు. దేశీయ వనరులను దృష్టిలో ఉంచుకొని.. భారతదేశ శ్రామిక శక్తి అవసరాలు పరిగణనలోకి తీసుకొని, అభిలషణీయమైన ఉపాధి విధానాన్ని రూపొందించుకోవాలి!!

ముఖ్యాంశాలు:

- ప్రస్తుత ధరల వద్ద 2007-08లో జీడీపీ రూ.46,93,602 కోట్లుగా కేంద్ర గణాంక సంస్థ అంచనా వేసింది.
- గత ఐదు దశాబ్దాల కాలంలో.. ప్రపంచం లో అడవుల విస్తీర్ణం 3 బిలియన్ హెక్టార్ల మేర తగ్గింది. మన దేశంలో వీటి విస్తీర్ణంలో 20 శాతం తగ్గింది.
- 2001 లెక్కల ప్రకారం... మొత్తం గ్రామీణ జనాభా 740.2 మిలియన్లు. వీరిలో 310.6 మిలియన్లు శ్రామికులు. అంటే.. వీరి శాతం 42. గ్రామీణ ప్రాం తాల్లోని పురుష జనాభాలో 52.4 శాతం శ్రామికులు. కాగా స్త్రీ జనాభాలో 31 శాతం మంది పనిలో పాలుపంచుకుంటున్నారు.
- మానవ మనుగడకు ముఖ్యమైనది ప్రాథమిక రంగం
- చిన్న, మధ్య, పెద్ద తరహా పరిశ్రమలకు సంబంధించి రికవరీ కాని బ్యాంక్ రుణాలు... మార్చి 31, 2006న రూ.5,50,444 కోట్ల నుంచి నవంబరు 23, 2007 నాటికి రూ.7,55,440 కోట్లకు పెరిగాయి.
- మన దేశ జీడీపీలో సేవా రంగం వాటా 1950-51లో 28.5 శాతం. అది 2006-07 నాటికి 61.9 శాతానికి పెరిగింది.